- : www.aknu.edu.in
- : nannayavani@aknu.edu.in
- : nannayanewstv
- : Adikavi Nannaya University
- : 9701293231

విశ్వవిద్యాలయ స్థాయి తొలి తెలుగు వార పత్రిక

# నన్నయ వాణి

ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం, రాజమహేంద్రవరం - ఆంధ్రప్రదేశ్

గౌరవ సంపాదకులు
ఆచార్య మొక్కా జగన్నాథరావు
ఉపకులపతి

ప్రధాన సంపాదకులు
ఆచార్య తుపాకుల అశోక్
కుల సచివులు

సంపాదకులు
డా.తలారి వాసు
సహాయాచార్య
తెలుగు శాఖ

పువ్వల ఆనంద్
ప్రజా సంబంధాల అధికారి
కోఆర్డినేటర్, మీడియా సెల్

సంపుటి : 1 | సంచిక : 42 | 02-08-2021 | పుటలు : 4


## ఒలింపిక్స్ విజేతలే స్ఫూర్తి

### వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు


**29 .07.21 (మీడియాసెల్)** టోక్యో ఒలింపిక్స్ వెయిట్ లిఫ్టింగ్ లో రజత పతకాన్ని సాధించిన మీరాబాయి చాను ను అభినందిస్తూ, ఒలింపిక్స్ విజేతలను యువత స్ఫూర్తిగా తీసుకొని క్రీడల్లో అభివృద్ధిని సాధించాలని వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు తెలియజేశారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ కేంద్ర పరిపాలన భవనం ఎదురుగా ఒలింపిక్స్ రింగ్స్ ను, విజేత మీరాబాయి చాను ఫ్లెక్సీని ఏర్పాటు చేశారు. వీటిని సందర్శించిన వీసీ మొక్కా జగన్నాథరావు మాట్లాడుతూ టోక్యో ఒలింపిక్స్ జరగుతున్న నేపథ్యంలో విద్యార్థులలో క్రీడా స్ఫూర్తిని నింపేందుకు ఒలింపిక్ రింగ్స్ ను, విజేతల చిత్రపటాలను విశ్వవిద్యాలయంలో ప్రదర్శిస్తున్నామన్నారు. యువత ఒలింపిక్స్ విజేతలను స్ఫూర్తిగా తీసుకొని క్రీడల్లో రాణించాలని తెలిపారు. గురువులు ఆయా క్రీడల్లో సామర్థ్యం ఉన్న యువతను గుర్తించి వారికి సరైన మార్గనిర్దేశం చేయాలన్నారు. పేద, ధనిక, గిరిజన వంటి తేడాలు లేకుండా సత్తా ఉన్న క్రీడాకారులకు అవకాశాలు కల్పించాలన్నారు. ప్రైవేటు సంస్థల ఆర్థిక సహకారాలు క్రీడాలకు ఎంతో అవసరమని, క్రీడా వసతులను మెరుగుపరచి చక్కని శిక్షణను అందిస్తే మంచి ఫలితాలు వస్తాయని చెప్పారు. క్రీడలపైనే ఆధారపడిన యువతకు ఉద్యోగ, ఉపాధి భరోసాలు కల్పించే విధంగా ప్రయత్నాలు చేయాలన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగాలలో 2శాతం క్రీడా కోటాగా కేటాయించడం హర్షణీయమని, ప్రభుత్వ క్రీడాప్రోత్సాహానికి అభినందనలు తెలియజేశారు. విశ్వవిద్యాలయ క్రీడాభివృద్ధికి కృషి చేస్తున్నామని, త్వరలోనే క్రీడామైదానాలు వసతులు పూర్తిగా అభివృద్ధి చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య టి.అశోక్, ప్రిన్సిపాల్స్ ఆచార్య ఎస్.టేకి, డా.వి.పెర్సిస్, డా.కె.రమణేశ్వరి, డా.కె.సుబ్బారావు, వి.ఎస్.దేవానంద్ తదతరులు పాల్గొన్నారు.



నన్నయ ప్రాంగణంలో ప్రదర్శించిన ఒలింపిక్స్ రింగ్స్







సింధు ప్రతిభకు

జయహో!

శుభాకాంక్షలతో....

- నన్నయవాణి

## పి.ఆర్. కాలేజ్ కి గ్రీన్ ఛాంపియన్ సర్టిఫికేట్

**31.07.21** **(మీడియాసెల్)**ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ అనుబంధ కళాశాల అయిన పిఠాపురం రాజాస్ ప్రభుత్వ కళాశాల "జిల్లా గ్రీన్ ఛాంపియన్ సర్టిఫికేట్"ను కైవసం చేసుకుంది. భారత ప్రభుత్వం, మహాత్మాగాంధీ నేషనల్ కౌన్సిల్ ఆఫ్ రూరల్ ఎడ్యుకేషన్, డిపార్టమెంట్ ఆఫ్ హయర్ ఎడ్యుకేషన్, మినిస్ట్రీ ఆఫ్ ఎడ్యుకేషన్ వారు స్వచ్ఛత కార్యాచరణ ప్రణాళిక అమలులో తూర్పుగోదావరి జిల్లా కాకినాడ పి.ఆర్. కాలేజ్ ను గుర్తించి సర్టిఫికెట్ ప్రదానం చేశారు. శనివారం ఆన్ లైన్ ద్వారా జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ చేవూరి హరికిరణ్ ఐ.ఎ.ఎస్., ఆదికవి నన్నయ యూనివర్సిటీ వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు, పి.ఆర్. కాలేజ్ ప్రిన్సిపాల్, ఆర్.జె.డి. డా.సి.కృష్ణ హాజరై పి.ఆర్. కళాశాల యాజమాన్యానికి శుభాకాంక్షలను తెలియజేశారు. తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ గా చేవూరి హరికిరణ్ బాధ్యతలు స్వీకరించి, తొలి సమావేశంగా ఈ కార్యక్రమంలో పాల్గొని పి.ఆర్. కళాశాలకు అభినందనలు తెయజేశారు. జిల్లాలోని ప్రతీ విద్యాసంస్థ స్వచ్ఛత యాక్షన్ ప్లాన్ ను అమలు చేసి ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మాణానికి కృషి చేయాలన్నారు. వీసీ జగన్నాథరావు మాట్లాడుతూ మహాత్మాగాంధీ నేషనల్ కౌన్సిల్ ఆఫ్ రూరల్ ఎడ్యుకేషన్ తో ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం అవగాహన ఒప్పందాన్ని కుదుర్చుకొని పలు విద్యాపరమైన సమావేశాలు, కార్యక్రమాలు నిర్వహిస్తుందని అన్నారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంతో పాటు అనుబంధ కళాశాలలు అన్ని స్వచ్ఛత యాక్షన్ ప్లాన్ ప్రణాళికా బద్ధంగా అమలు చేయాలని సూచించారు. పి.ఆర్. కాలేజ్ ప్రిన్సిపాల్, ఆర్.జె.డి. డాక్టర్.సి.కృష్ణ మాట్లాడుతూ తమ గురువు వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు మరియు జిల్లా అధికారుల సహకారంతో పి.ఆర్. కళాశాలను మరింత అభివృద్ధి చేస్తామని అన్నారు. వన్ డిస్ట్రిక్ వన్ గ్రీన్ ఛాంపియన్ అవార్డుకు కృషి చేసిన అందరిని అభినందించారు. ఈ కార్యక్రమంలో పి.ఆర్.కాలేజ్ వైస్ ప్రిన్సిపాల్ డా.టి.కె.వి.శ్రీనివాసరావు, ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రామ్ ఆఫీసర్ పి.వి.కృష్ణారావు, మహాత్మాగాంధీ నేషనల్ కౌన్సిల్ ఆఫ్ రూరల్ ఎడ్యుకేషన్ కోఆర్డినేటర్ సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు.



## సంపాదకీయం



# కైజెన్

రోడ్డుమీద వెళ్తున్నప్పుడు లారీల వంటి పెద్ద వాహనాలు వెనుక 'నిదానమే ప్రధానం'అని రాసి ఉంటుంది. చూసే ఉంటారు. ప్రధానమేకాదు 'నిదానమే విధానం' కూడా. దీనినే కైజెన్ సూత్రమంటారు. ఏ మార్పు అయినా క్రమక్రమంగా జరగాలంటున్నది జపనీయుల కైజెన్ సూత్రం.అది ఏ రంగంలోనైనా కావచ్చు. అంతెందుకు జీవనశైలి సర్దుబాటుకు కూడా ఇది వర్తిస్తుంది. చిన్నచిన్న అడుగులు శక్తిమంతంగా పనిచేస్తాయి.తీవ్రమైన వేగం లేకపోవచ్చు.గమ్యం చేరుకోవాలన్న తపన, సాధన గొప్పవి.

చాలా చిన్నప్పటి కథలో పందెంలో కుందేలు పరుగులతో ముందుకెళ్లి చెట్టుక్రింద సేద తీరుతూ నిద్రపోతుంది.తాబేలుకు లక్ష్యమే సర్వస్వం కాబట్టి గెలిచింది.ఇదే కైజెన్ సిద్ధాంతం. కొద్ది కొద్ది మార్పులే దీర్ఘకాలంలో కొండంత ప్రభావాల్ని చూపుతాయి. క్రమ క్రమమైన ఎదుగుదల ఏదో ఓ రోజు ఆకాశమంత ఎత్తుకు తీసుకెళ్తాయి. చిన్న చిన్న ప్రయత్నాలన్నీ పోగై కొండంత అండనిస్తాయి.

జపనీస్ భాషలో కై అంటే మార్పు.జెన్ అంటే మంచి. కైజెన్ అంటే మంచిమార్పు. నిరంతరం మెరుగుపడుతూ ఉండటం. మెరుగుపడాలి కూడా. కొత్తను ఆమోదించలేని అభద్రత కైజెన్ సూత్రానికి పరమ శత్రువు. పలాయన వాదం,ఓడిపోవటం,ఉన్నది ఉన్నట్లే ఉంచాలనుకోవటం,ఏ మార్పునూ కోరుకోకపోవటం ఈ సిద్ధాంతానికి వీలుకాదు.కైజెన్ కు పరిమితులు, మినహాయింపులు,హద్దులు లేవు. ఎక్కడైనా, ఎప్పుడైనా ఎవరైనా అన్వయించుకోవచ్చు. వ్యక్తి, వ్యవస్థ, సంస్థ ఏదైనా కావచ్చు. ఒక్కసారి ఆ నిదానాన్ని , విధానాన్ని అలవాటు చేసుకుని మనో స్థైర్యాన్ని కూడగట్టుకుంటే ఓ పెద్దమార్పు వైపుగా చిన్న ప్రయత్నం మొదలైనట్లే.

"ఎందుకు?"అన్న ప్రశ్న నాకు నేర్పినందుకు ఈ పుస్తకం మా నాన్నకు అంకితం! అన్నారు త్రిపురనేని గోపీచంద్.ఎందుకు? అన్న ప్రశ్న దగ్గరే ఆచరణ మొదలవుతుంది.

"నీ బాధ్యతల్ని నీవు సక్రమంగా నిర్వర్తించు. అదే సర్వస్వం అన్నట్టు,ఆ పనిలో లీనమైపో. కర్మ ఫలాలతో ఎలాంటి అనుబంధం పెంచుకోవద్దు. ఫలితాల సంగతి నాకు వదిలిపెట్టు" అంటారు గీతాచార్యులు.కైజెన్ సూత్రంలో కూడా ఇదేఉంది. ఫలితం కంటే పరిపూర్ణతకే ఇక్కడ పెద్దపీట! పనిలో ఆనందాన్ని పొందటంలో ఫలితం గురించిన ఆలోచనేముంది? కైజెన్ సూత్రం మూలాల్లోంచి మొదలౌతుంది. కింది స్థాయి నుంచి చిన్న చిన్న మార్పుల నుంచి ప్రారంభమవుతుంది.కింది స్థాయి ఉద్యోగి నుంచి అధికారి వరకూ పనితీరు మీద, పరిజ్ఞానంమీద ఈ సూత్రం పని చేస్తుంది.

మసాకీ ఇమాయ్ రాసిన 'కైజెన్ – ది కీ టు జపాన్స్ కంపిటీటివ్ సక్సస్' పుస్తకం కైజెన్ అభిమానులకు భగవద్గీత, బైబిల్, ఖురాన్ లాంటిది. ఒక్కో మెట్టూ నిదానంగా ఎక్కే విజేతలకు ఘోర వైఫల్యాలు ఉండవు. నిన్నటితో పోలిస్తే ఈరోజు నువ్వెంత మారావు... ఈరోజుతో బేరీజు వేస్తే రేపటికి ఇంకెంత మారబోతున్నావు... ఇలా ఆ మదింపు చిన్న చిన్న మార్పుల చుట్టూ తిరుగుతుంది.కైజెన్ లో లక్ష్యాన్ని చేరుకునే ప్రక్రియ ప్రధానమైంది. జయోస్తు!


విశ్వవిద్యాలయం12B, ISO, AICTE సాధించింది. త్వరలో NAAC మదింపులో ఒక గ్రేడ్ సంపాదించుకుంటాం. కైజెన్ సూత్రం ప్రకారం టీం వర్క్ కన్నా టీంలో ఉండే మనుషులు ఒకరిపై ఒకరికుండే నమ్మకం, నిబద్ధత,పనిపట్ల శ్రద్ధ,ఓర్పు,నిదానం,ఒక విధానం....ఇవే ముఖ్యమైనవి ఏ పనికైనా,ఏది సాధించటానికైనా.విజయోస్తు!!

# డా.కె.రమణేశ్వరికి వీసీ అభినందనలు



**30 .07.21 (మీడియాసెల్)** ఉన్నతవిద్యలో శక్తివతంమైన మహిళగా గుర్తింపబడిన ఆదికవి నన్నయ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ప్రిన్సిపాల్ డా.కె.రమణేశ్వరిని వీసీఆచార్య మొక్కా జగన్నాథరావు అభినందించారు. విశ్వవిద్యాలయంలో శుక్రవారం డా.కె.రమణేశ్వరిని శాలువాతో సన్మానించి జ్ఞాపికను అందజేసి అభినందనలు తెలియజేసారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ (uLektz) యులెక్ట్స్ వాల్ ఆఫ్ ఫేమ్ వారు భారతదేశ వ్యాప్తంగా ఉన్నత విద్యలో అత్యంత శక్తివంతమైన 50 మంది మహిళలను ప్రకటించిందని, దానిలో డా.కె.రమణేశ్వరి ఉండడం విశ్వ విద్యాలయానికి గర్వకారణమన్నారు. ఉన్నత విద్యలో బోధన, పరిపాలన, పరిశోధన, ప్రచురణలు వంటి అనేక అంశాల ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేసినట్లు పెర్కొన్నారని చెప్పారు. విశ్వవిద్యాలయంలో పురుషుల కంటేఅధికంగా స్త్రీలు ఉన్నారని విద్యార్థులుగాను, ఉద్యోగులుగాను, అధికారులుగాను కీలక పాత్రలను పోషిస్తున్నారని తెలిపారు.ఇదే స్ఫూర్తితో విశ్వవిద్యాలయాన్ని మరింత అభివృద్ధివైపు నడిపించాలని సూచించారు. రిజిస్ట్రార్ ఆచార్య టి.అశోక్, ప్రిన్సిపాల్ డా.వి.పెర్సిస్,అధికారులు, అధ్యాపకులు డా.కె.రమణేశ్వరికి అభినందనలు తెలియజేశారు.

## ఎన్.ఎస్.ఎస్.ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రామ్‌కు స్పందన





**సమావేశంలో మాట్లాడుతున్న పరిశోధకులు.**

**28 .07.21 (మీడియాసెల్)** ఆదికవి నన్నయ విశ్వ విద్యాలయం ఎన్.ఎస్.ఎస్. విభాగం ఆధ్వర్యంలోఈ నెల 26వ తేది నుండి 30 తేది వరకు జరుగుతున్న ఐదు రోజుల అంతర్జాతీయ ఆన్ లైన్ ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ కు విశేష స్పందన వస్తుందని కన్వీనర్ గా ఎన్.ఎస్.ఎస్ కోఆర్డినేటర్ డా.బి.కెజియారాణి తెలిపారు. "బ్లాక్ చెయిన్ దరఖాస్తులు కేసులు మరియు అవకాశాలను ఉపయోగించడి"అనే అంశంపై జరుగుతున్న ఎఫ్.డి.పి. బుధవారం మూడవ రోజుకు చేరుకుంది. ఈ కార్యక్రమంలో కన్వీనర్,ఎన్.ఎస్.ఎస్. కోఆర్డినేటర్ డా.బి.కెజియారాణి మాట్లాడుతూ వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు ప్రోత్సాహంతో ఐదు రోజుల అంతర్జాతీయ ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ నిర్వహిస్తున్నామని దీనిలో ఆయా దేశాల నుండి నిష్ణాతులు హాజరై అమూల్యమైన సందేశాలను ఇస్తున్నారని చెప్పారు.ఇంజనీరింగ్ కు చెందిన విద్యార్థులు, పరిశోధకులు, అధ్యాపకులు ఆయా ప్రాంతాల నుండి అధికసంఖ్యలో ఆన్లైన్ ద్వారా వీక్షిస్తున్నారని, ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ కు చక్కనిస్పందన వస్తుందని తెలిపారు. తరువాత అరవింద్ వోరుగంటి ఉపాధ్యక్షుడు బ్లాక్ చెయిన్ ఐ.డి.ఎస్.ఇంక్ మాట్లాడుతూ బ్లాక్ చెయిన్ పరిచయం, అవసరం, ఉపయోగాలను వివరించారు. విమానాల తయారి, ఆటోమోబైల రంగాలలో బ్లాక్ చెయిన్ పాత్రను గురించి క్షుణంగా తెలియజేశారు. ఐదు రోజుల ఎఫ్.డి.పి.లో ప్రధాన వక్తలుగా జూలియన్ గోర్డాన్, విపి. ఎపిఎసి, హైపర్ లెడ్జర్, ఆండ్రియా ప్రోసినోన్ గౌరవ సభ్యుడు, కెనడియన్ బ్లాక్ చెయిన్ అసోసియేషన్, అరవింద్ వోరుగంటి ఉపాధ్యక్షుడు బ్లాక్చెయిన్ ఐ.డి.ఎస్.ఇంక్, దీపక్ అగర్వాల్ సీనియర్ మేనేజర్ ఇన్నైట్ ఇంక్, జయప్రకాష్ ప్రిన్సిపాల సాఫ్ట్ వేర్ ఇంజనీర్ ఒరాకిల్ ఇండియా వంటి ప్రముఖులు హాజరై ఉపన్యసిస్తున్నారు.

## సాంకేతిక పరిజ్ఞాన భద్రతపై అవగాహన పెంచుకుందాం

### ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ ప్రారంభించిన వీసీ



**26 .07.21 (మీడియాసెల్)** మానవ జీవితాలు, ఆలోచనలు సాంకేతిక పరిజ్ఞానంపై పూర్తిగా ఆధారపడి ఉన్నాయని, వాటిని భద్రపరచుకొని కొత్త మార్గాలపై అవగాహనను పెంచుకోవాలని వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఎన్.ఎస్.ఎస్. విభాగం ఆధ్వర్యంలో ఈ నెల 26వ తేది నుండి 30 తేది వరకు ఐదు రోజుల అంతర్జాతీయ ఆన్ లైన్ ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ సోమవారం నుండి ప్రారంభం అయింది. "బ్లాక్ చెయిన్ దరఖాస్తులు కేసులు మరియు అవకాశాలను ఉపయోగించడి" అనే అంశంపై జరిగే ఈ కార్యక్రమానికి కన్వీనర్ గా ఎన్.ఎస్.ఎస్. కోఆర్డినేటర్ డా.బి.కెజియారాణి వ్యవహరించారు. వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు ముఖ్య అతిథిగా హాజరై ఎఫ్.డి.పి. ని ప్రారంభించి కీలకోపన్యాసం చేశారు. వీసీ మాట్లాడుతూ బ్లాక్ చెయిన్ టెక్నాలజీ ద్వారా నెట్ వర్క్ లలో ఉన్న భద్రతా సమస్యలను పరిష్కరిస్తున్నారు. సాంకేతికంగా జరిగే మోసాలకు, హ్యాకింగ్ లకు బ్లాక్ చెయిన్ ద్వారా చెక్ పెట్టవచ్చునన్నారు. క్రిప్టోకరెన్సీల అభివృద్ధి "నాణేల" నిల్వ కోసం బ్లాక్ చెయిన్ టెక్వాలజీపై ఆధారపడుతుందని, క్రిప్టోకరెన్సీలు బ్లాక్ చెయిన్ యొక్క అనేక అనువర్తనాల్లో ఒకటిగా ఉన్నప్పటికీ ఎక్కువ ప్రజాదరణ పొందిందన్నారు. ఈ ఫ్యాకల్టీ డెవలెప్మెంట్ ప్రోగ్రామ్ ద్వారా కొత్త మార్గాలను, కొత్త అవకాశాలను రూపొందించడానికి సహాయపడుతుందన్నారు. తరువాత ఈ ఐదు రోజుల ఎఫ్.డి.పి. లో ప్రధాన వక్తలుగా జూలియన్ గోర్డాన్, విపి. ఎపిఎసి, హైపర్ లెడ్జర్, ఆంద్రియా ప్రోసినోన్ గౌరవ సభ్యుడు, కెనడియన్ బ్లాక్ చెయిన్ అసోసియేషన్, అరవింద్ వోరుగంటి ఉపాధ్యక్షుడు బ్లాక్ చెయిన్ ఐ.డి.ఎస్.ఇంక్, దీపక్ అగర్వాల్ సీనియర్ మేనేజర్ ఇన్నైట్ ఇంక్, జయప్రకాష్ ప్రిన్సిపాల్ సాఫ్ట్ వేర్ ఇంజనీర్ ఒరాకిల్ ఇండియా వంటి ప్రముఖులు హాజరై ఉపన్యాసించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య టి.అశోక్, ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డా.బి.కెజియారాణి, ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రామ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మంచి మాట



ఇతరులు సాధ్యం కాదన్న దానిని చేయగలిగిన సందర్భమే మిమ్మల్ని మీరు నిరూపించుకునే సమయం.

# ఉద్యోగ నైపుణ్యాలను అలవర్చుకోండి

## వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు



సమావేశంలో మాట్లాడుతున్న వీసీ జగన్నాథరావు

**26.07.21 (మీడియాసెల్)**విద్యార్థి దశ నుండే యువత ఆయా రంగాలకు సంబంధించిన ఉద్యోగ నైపుణ్యాలను అలవర్చుకోవాలని ఉపకులపతి ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. ఆదికవి నన్నయ యూనివర్సిటీ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఆధ్వర్యంలో సోమవారం విటైగర్ సిస్టమ్స్ ఇండియ ప్రైవేట్ లిమిటెడ్ వారు ప్లేస్మెంట్ డ్రైవ్ ను నిర్వహించారు. యూనివర్సిటీ కన్వెన్షన్ సెంటర్ లో నిర్వహించిన ప్లేస్మెంట్ డ్రైవ్ ప్రారంభోత్సవ సమావేశానికి ముఖ్య అతిథిగా వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు హాజరై మాట్లాడుతూ విద్యార్థిదశలోనే యువత లా%శీ%గ్వేజ్ స్కిల్స్, కమ్యూనికేషన్ స్కిల్స్ పై పట్టు సాధించాలని అన్నారు. నైన్యాలను అభివృద్ధి చేసుకోవడం ద్వారా చక్కని ఉద్యోగావకాశాలు లభిస్తాయని తెలిపారు. ఉద్యోగంలో ఎంత ఉన్నత స్థానాలకు చేరుకున్న తొలిసారిగా పని చేసిన కంపెనీలను ఎప్పుడు మరువకూడదని అన్నారు. ఎటువంటి అనుభవం లేకపోయిన అవకాశాన్నిచ్చి, శిక్షణ ఇచ్చి, పనిని నేర్పించి, మార్గనిర్దేశం చేసిన కంపెనీలకు ఎప్పుడు కృతజ్ఞులుగా ఉండాలన్నారు. గోదావరి జిల్లాల విద్యార్థులు ఎంతో ప్రతిభవంతులను వీరికి అవకాశాలు కల్పిస్తే మంచి ఫలితాలను ఇస్తారని, ఎక్కువ మందికి విటైగర్ సిస్టమ్స్ ఇండియ ప్రైవేట్ లిమిటెడ్ లో ఉద్యోగావకాశాలు కల్పించాలని హెచ్.ఆర్. లకు సూచించారు. తరువాత విటైగర్ సిస్టమ్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ లో మార్కెటింగ్ మేనేజర్, గ్రాఫిక్ డిజైనర్, వెబ్ డిజైనర్, సాఫ్ట్ వేర్ డెవలప్పర్, బిజినెస్ ఎనలిస్ట్ వంటి వివిధ పోస్టుల భర్తికి సంబంధించి వ్రాత పరీక్షను నిర్వహించారు. బిటెక్, బిఈ, ఎంటెక్, ఎంసిఎ(సిఎస్ లేదా ఐటి విద్యార్థులు)తో పాటు ఎంబిఏ., బిసిఏ., బి.బి.ఎం. విద్యార్థులు హాజరై పరీక్షలు వ్రాసారు. వీటిలో ఉత్తీర్ణత సాధించిన వారికి ఆన్ లైన్ ద్వారా ఇంటర్వ్యూలు నిర్వహించి అభ్యర్థులను ఎంపిక చేస్తారని యూనివర్సిటీ స్కిల్ డెవలప్మెంట్ కోఆర్డినేటర్ డా.బి.జగన్మోహనరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ స్కిల్ డెవలప్మెంట్ కోఆర్డినేటర్ డా.బి.జగన్మోహనరెడ్డి, ప్రిన్సిపాల్ డా.వి.పెర్సిస్, విటైగర్ సిస్టమ్స్ ఇండియ ప్రైవేట్ లిమిటెడ్ హెచ్.ఆర్ విద్యాదేవరాజ్ పాల్గొన్నారు.

# కణాలు, అణువులపై లోతైన పరిశోధనలు

## జువాలజీ సహాచార్యులు డా.ఎ.మట్టారెడ్డి



వినిమయ లెక్చర్ క్లబ్ లో మాట్లాడుతున్న డా.ఎ.మట్టారెడ్డి

**31.07.21 (మీడియాసెల్)** కణాలు, అణువుల స్థాయిలో అవగాహన చేసుకొనేందుకు లోతైన పరిశోధనలు జరుగుతున్నాయని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ జువాలజీ సహాచార్యులు డాక్టర్.ఎ.మట్టారెడ్డి తెలిపారు. యూనివర్సిటీ కన్వెన్షన్ సెంటర్ లో శనివారం "వినిమయ లెక్చర్ క్లబ్" ను నిర్వహించారు. ముఖ్య అతిథిగా వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు హాజరై వినిమయ లెక్చర్ క్లబ్ ను ప్రారంభించారు. ఈ సమావేశంలో డా.ఎ.మట్టారెడ్డి కణాలు అణువుల స్థాయిలో వివిధ ఔషధాలు ఏవిధంగా పని చేస్తాయనే అంశాలను తన పరిశోధనలలో నుండి వివరించారు. శరీరంలోని అవయవాలు, వాటిలోని కణాలు, అణువుల స్థాయిలో పరిశోధన చేయడం ఎంతో ఆసక్తికరమైన విషయమని అన్నారు. మానవులకు అనారోగ్యాలు కలిగినప్పుడు ఉపయోగించే ఔషధాలు కణాలపై, అణువులపై ఏ విధంగా పని చేస్తుంది, ఏ విధమైన ఫలితాలనిస్తుంది అనే అంశాలను క్షుణ్ణంగా వివరించారు. కణాలలో అణువుల స్థాయిలో జరిగే చర్యలను అవగాహన చేసుకుంటూ దానికి తగిన ఔషధాలను తయారు చేయవచ్చునని చెప్పారు. శరీరానికి గాయాలను నయం చేయడానికి ఉపయోగించే ఔషధాల పనితీరు, వాటి ఫలితాల "యాంటీ ఇన్ఫ్లమేటరీ డ్రగ్స్" పేరుతో వివరించారు. మూలకణాల పరిశోధన, మూలకణాల చికిత్స వంటి అంశాలను పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా విపులీకరించారు. అనంతరం అధ్యాపకులు అడిగిన పలు సందేహాలను ఆయన నివృత్తి చేశారు.సాధికారిక ఉపన్యాసాన్నిచ్చిన డా.ఎ.మట్టారెడ్డిని వీసీ మొక్కా జగన్నాథరావు, వినిమయ లెక్చర్ కోఆర్డినేటర్ డా.వి.పెర్సిస్ మరియు అధ్యాపకులు అభినందించారు.

# అగ్రి నానో టెక్నాలజీస్ వెబినార్ ను సద్వినియోగం చేసుకోండి


## బ్రోచర్ ఆవిష్కరించిన వీసీ మొక్కా జగన్నాథరావు

**27 .07.21 (మీడియాసెల్)**ఆదికవి నన్నయ యూనివర్సిటీ ఫిజిక్స్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "అగ్రి నానో టెక్నాలజీస్ అండ్ డైలెక్ట్రిక్ మెటీరియల్స్" నేషనల్ వెబినార్ ను సద్వినియోగం చేసుకోవాలని వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. విశ్వవిద్యాలయంలో మంగళవారం ఈ వెబినార్ కు సంబంధించిన బ్రోచర్ ను వీసీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ ఆదికవి నన్నయ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ లోని ఫిజిక్స్ విభాగం ఆధ్వర్యంలో ఆగష్టు 4వ తేదిన "అగ్రి నానో టెక్నాలజీస్ అండ్ డైలెక్ట్రిక్ మెటీరియల్స్" అనే అంశంపై నేషనల్ వెబినార్ నిర్వహిస్తున్నారని అన్నారు. ఫిజిక్స్ విభాగాధ్యాపకురాలు డా.ఎస్.రాజ్యలక్ష్మి కన్వీనర్ గా వ్యవహరిస్తున్న ఈ వెబినార్ కు వక్తలుగా ఆచార్య ఎన్.జి.రంగా అగ్రికల్చర్ యూనివర్సిటీ తిరుపతి ప్రిన్సిపాల్ సైంటిస్ట్ డా.టి.ఎన్.వి.కె.వి ప్రసాద్, గీతమ్ స్కూల్ ఆఫ్ సైన్సెస్ హైదరాబాద్ సహాయాచార్యులు డా.టి.విశ్వం హాజరై అగ్రి నానో టెక్నాలజీస్ అండ్ డైలెక్ట్రిక్ మెటీరియల్స్ పై పలు ఆసక్తికర విషయాలను తెలియజేస్తారని తెలిపారు. ఈ నేషనల్ వెబినార్ ను అధ్యాపకులు, విద్యార్థులు, పరిశోధకులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య టి.అశోక్, ప్రిన్సిపాల్ డా.కె.రమణేశ్వరి, కన్వీనర్ డా.ఎస్.రాజ్యలక్ష్మి, కోకన్వీనర్స్ డా.వై.సుష్మప్రియ, వి.రాజశేఖర్ పాల్గొన్నారు.


బ్రోచర్ ను ఆవిష్కరిస్తున్న వీసీ మొక్కా జగన్నాథరావు

# కోవిడ్ ఇచ్చిన అవకాశమే ఆన్ లైన్ విజ్ఞానం

## వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు


సమావేశంలో మాట్లాడుతున్న వీసీ జగన్నాథరావు

**27 .07.21 (మీడియాసెల్)**కోవిడ్ మహమ్మారి పట్ల భయందోళనలు చెందకుండా జాగ్రత్తలు పాటిస్తూ, కోవిడ్ ఇచ్చిన గొప్ప అవకాశంగా ఆన్ లైన్ విజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకోవాలని వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం కాలేజ్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ లోని కెమిస్ట్రీ విభాగం ఆధ్వర్యంలో "ఐ.ఆర్ అండ్ ఎన్.ఎం.ఆర్ స్పెక్ట్రోస్కోపీ" అనే అంశంపై నేషనల్ వెబినార్ ను నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు మాట్లాడుతూ ఆయా రంగాల్లో నిష్ణాతులైన వారి సందేశాలను సులభంగా వినడానికి కోవిడ్ అందించిన గొప్ప అవకాశం ఆన్ లైన్ ప్లాట్ ఫామ్ అని అన్నారు. న్యూక్లియర్ మాగ్నెటిక్ రెసొనెన్స్ (ఎన్.ఎం.ఆర్) స్పెక్ట్రోస్కోపీ రసాయన శాస్త్రంలో అతిసూక్ష్మపదార్థాల నిర్ధారణకు మరియు విశదీకరణకు ఉపయోగపడుతుందని, రసాయన శాస్త్ర పరిశోధకులు వీటిపై మరిన్ని అధ్యయనాలు చేయాలని చెప్పారు. ఇన్ఫ్రారెడ్(ఐ.ఆర్) స్పెక్ట్రోస్కోపీ అణువులతో సంకర్షణ చెందుతుందని తెలిపారు. ఆర్గానిక్, ఫార్మా లోని సూక్ష్త పదార్థాలను పరిశీలించడానికి రసాయనశాస్త్రంలో ఇటువంటి పరిజ్ఞానాలు ఉన్నాయని, వీటిలో నిష్ణాతులైన వారి ద్వారా పూర్తి సమాచారాన్ని తెలుసుకోవచ్చునని చెప్పారు. ఇటువంటి వెబినార్లు ద్వారా కొత్త విషయాలను తెలుసుకుని వాటిపై అధ్యయనాలు చేయాడానికి అవకాశాలు ఏర్పడతాయన్నారు. రిసోర్స్ పర్సన్ సీనియర్ సైంటిస్ట్ డా.ఎ.వి.రమణరెడ్డి మాట్లాడుతూ ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం నిర్వహిస్తున్న ఆన్ లైన్ వెబినార్లు హర్షణీయమని వీసీ కి అభినందనలు తెలియజేశారు. ఇన్ఫ్రారెడ్(ఐ.ఆర్.) అండ్ న్యూక్లియర్ మాగ్నెటిక్ రెసొనెన్స్ (ఎన్.ఎం.ఆర్.) స్పెక్ట్రోస్కోపీ విధానాలను, వాటి ఉపయోగాలను క్షుణంగా వివరించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య టి.అశోక్, కన్వీనర్ కెమిస్ట్రీ విభాగాధిపతి డా.బి.జగన్మోహనరెడ్డి, ప్రిన్సిపాల్ డా.కె.రమణేశ్వరి, విభాగాధ్యాపకులు పాల్గొన్నారు.

# బి.ఎడ్.రికార్డుల మూల్యాంకనాన్ని పరిశీలించిన వీసీ

**30 .07.21 (మీడియాసెల్)** ఉభయగోదావరి జిల్లాల్లోని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం పరిధిలోని ఎడ్యుకేషన్ కళాశాలలకు సంబంధించిన బి.ఎడ్, ఎం.ఎడ్. రికార్డుల మూల్యాంకన కేంద్రాన్ని వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు పరిశీలించారు. శుక్రవారం విశ్వవిద్యాలయంలో వీసీ రికార్డుల మూల్యాంకనాన్ని పరిశీలించి అధ్యాపకులకు పలు సూచనలందించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ విశ్వవిద్యాలయం పరిధిలోని 49 బి.ఈడీ కళాశాలలు, 8 ఎం.ఈడీ కళాశాలల నుండి7325 బి.ఈడీ రికార్డులు, 290 ఎం.ఈడీ రికార్డులకు సంబంధించిన వ ం ా ల ా ్య ం క ్ న ం జరుగతుందన్నారు.భావి తరాలకు విద్యాబుద్ధులు నేర్పించేది ఉపాధ్యాయవృత్తి. విద్యార్థుల విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని, రికార్డుల మూల్యాంకనాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని అధ్యాపకులకు సూచించారు. రికార్డుల మూల్యాంకనంలో విద్యార్థులకు ఆయా పాఠ్యాంశాలపై ఉన్న పట్టు, నైపుణ్యతలు తెలుస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా.కె.సుబ్బారావు, అధ్యాపకులు పాల్గొన్నారు.


రికార్డుల మూల్యాంకనాన్ని పరిశీలిస్తున్న వీసీ జగన్నాథరావు


# పీజీ పరీక్షా ఫలితాలు విడుదల

**29 .07.21 (మీడియాసెల్)** ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం క్యాంపస్ లతో పాటు అనుబంధ కళాశాలల్లోని పీజీ మూడవ సెమిస్టర్ పరీక్ష ఫలితాలను వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు విడుదల చేశారు. విశ్వవిద్యాలయంలో గురువారం వీసీ పరీక్ష ఫలితాలను విడుదల చేసి వివరాలను తెలియజేశారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం పరిధిలోని ఆర్ట్స్ అండ్ కామర్స్, సైన్స్ అండ్ టెక్నాలజీ, ఇంజనీరింగ్, ఎడ్యుకేషన్ కళాశాలల్లోని ఆయా కోర్సులలో 4073 మంది విద్యార్థులు పీజీ మూడవ సెమిస్టర్ పరీక్షలను వ్రాశారని వీరిలో 3234 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని ఉత్తీర్ణత శాతం 79.40గా ఉందని అన్నారు. అలాగే ఎం.సి.ఎ. కోర్సులో ఐదవ సెమిస్టర్ పరీక్షలు 672 మంది విద్యార్థులు వ్రాయగా వీరిలో 574 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని ఉత్తీర్ణత శాతం 85 గా ఉందన్నారు. కోవిడ్ సమయంలో కూడా సమర్థవంతంగా పరీక్షలు నిర్వహించి, మూల్యాంకనం చేయించి సకాలంలో ఫలితాలను అందించిన పరీక్ష నిర్వహణ విభాగాన్ని వీసీ అభినందించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య టి.అశోక్, డీన్ డా.ఎ.మట్టారెడ్డి, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ ఎస్.లింగారెడ్డి,అసిస్టెంట్ రిజిస్ట్రార్ విజయకుమారి,సిస్టమ్ మేనేజర్ ఏ.వి.ఎమ్.జ్యోతి తదితరులు పాల్గొన్నారు.


పీజీ పరీక్ష ఫలితాలను విడుదల చేసిన వీసీ జగన్నాథరావు

# నన్నయకు ఎ.ఐ.సి.టి.ఇ. గుర్తింపు

## వీసీ జగన్నాథరావును అభినందించిన ప్రత్యేకాధికారి డా.ఎం.కమలకుమారి, ఆదిత్య డా.ఎన్.శేషారెడ్డి



ఏ.ఐ.సి.టి.ఇ.సర్టిఫికేట్ ను ఆవిష్కరిస్తున్న వీసీ

**31 .07.21 (మీడియాసెల్)** ఆదికవి నన్నయ యూనివర్సిటీలోని ఇంజనీరింగ్ , ఎంబీఏ , ఎంసీఏ కోర్సులకు ఆల్ ఇండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ (ఎ.ఐ.సి.టీ.ఇ.) గుర్తింపు లభించిందని ఉపకులపతి ఆచార్య మొక్కా జగన్నాథరావు పేర్కొన్నారు . శనివారం విశ్వవిద్యాలయ కాకినాడ క్యాపంస్ నందు ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ విశ్వవిద్యాలయ ఆమోదంతో ఇంజనీరింగ్ , ఎంబీఏ , ఎంసీఏ కోర్సులు జరిగాయని, ఇప్పుడు ఆల్ ఇండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ ఆమోదం కూడా లభించిందన్నారు . ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం రాజమహేంద్రవరం క్యాంపస్ మరియు కాకినాడ ఎం . ఎస్.ఎన్. క్యాంపస్ లలోని ఇంజనీరింగ్ , ఎంబీఏ , ఎంసీఏ కోర్సులకు ఎ.ఐ.సి.టి.ఇ.గుర్తింపు దక్కిందన్నారు.గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఆర్గనైజేషన్ ద్వారా లభించే ఈ గుర్తింపుతో విశ్వవిద్యాలయానికి , అధ్యాపకులకు , విద్యార్థులకు ఎన్నో ప్రయోజనాలు ఉంటాయని చెప్పారు . విశ్వవిద్యాలయంలోని ఇంజనీరింగ్ , ఎంబీఏ , ఎంసీఏ కోర్సుల నిర్వహణకు , ల్యాబ్స్ మరియు వసతులకు ప్రత్యేక నిధులు సమకూర్చుకొనే అవకాశం ఉంటుందన్నారు . అధ్యాపకులకు ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ లు నిర్వహించేందుకు అవకాశం లభిస్తుందని , ఫ్యాకల్టీ అవార్డులు , ఫ్యాకల్టీ విజిటింగ్స్ వంటివి ఉంటాయన్నారు . పరిశోధక విద్యార్థులకు , ఎస్సీ , ఎస్టీ విద్యార్థులకు విలువైన స్కాలర్ షిప్ లు అందుతాయన్నారు . ఎ.ఐ.సి.టి.ఇ గుర్తింపు ద్వారా మరెన్నో ప్రయోజనాలు విశ్వవిద్యాలయం చూడబోతుందని చెప్పారు . సంవత్సరకాలంగా ఎ.ఐ.సి.టి.ఇ. గుర్తింపు సాధనగా ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డా.వి. పెర్సిస్ , కాకినాడ క్యాంపస్ ప్రత్యేకాధికారి డా.ఎం. కమలకుమారి , అధ్యాపకులు సమష్టిగా కృషి చేశారని వారిని అభినందించారు . విశ్వవిద్యాలయంలోని అధికారులు , అధ్యాపకులు ఇదే స్ఫూర్తితో ఈ ఏడాదే నాక్ గుర్తింపును కూడా సాధించేలా కృషి చేయాలని వీసీ కోరారు . కాకినాడ క్యాంపస్ ప్రత్యేకాధికారి డా.కమలకుమారి మాట్లాడుతూ కాకినాడ ఎం . ఎస్.ఎన్. క్యాంపస్ లోని ఎంసీఏ , ఎంబీఏ కోర్సులకు ఎ.ఐ.సి.టి.ఇ. గుర్తింపు లభించిటంపట్ల , దానికి కృషి చేసిన వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావుకు కృతజ్ఞతలు తెలియజేసి అభినందనలు తెలిపారు . వీసీగా ఆచార్య జగన్నాథరావు , మార్గదర్శనం లో త్వరలో ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం నాక్ గుర్తింపును సాధిస్తుందని అన్నారు . ఆదిత్య విద్యాసంస్థల అధినేత శేషారెడ్డి మాట్లాడుతూ వీసీ జగన్నాథరావు మార్గదర్శకంలో సంవత్సర కాలంలోనే ఎ.ఐ.సి.టి.ఇ. ఆమోదాన్ని సంపాదించుకోవటం అభినందనీయమని , ఎ.ఐ.సి.టి.ఇ. నోటిఫికేషన్ కు అప్లై చేయడం , స్క్రూటీనీ నిర్వహణ , కమిటీల పరిశీలన వంటి అన్ని అంశాలలో వీసీ ప్రత్యేక శ్రద్ధ వహించి ప్రోత్సాహకంగా నిలిచారని కొనియాడారు. ఎ.ఐ.సి.టి.ఇ. గుర్తింపు రావటం చాలా ఆనందకరమని ప్రేవైట్ విద్యాసంస్థల తరుపున తమ సహకారం కూడా యూనివర్శిటికి ఉంటుందని పేర్కొన్నారు. ఐడియల్ కాలేజి కరస్పాండెంట్ డా.చిరంజీవినీ కుమారి మాట్లాడుతూ చాలా కాలం క్రితమే ఈ యూనివర్శిటీకి ఎ.ఐ.సి.టి.ఇ. గుర్తింపు రావాలని కారణాలు ఏమైనా ప్రస్తుతం రావటం యూనివర్శిటీ పరిధిలో గల సుమారు 400 కలాశాలలకు ఉపయోగకరమని జాతీయ స్థాయి గుర్తింపు రావటానికి కృషి చేసిన వీసి.ఇతర బృందానికి అభినందనలు తెలిపారు . ఈ కార్యక్రమంలో క్యాంపస్ వివిధ విభాగాల అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు .

## ఏ.ఐ.సి.టి.ఇ.సాధనలో వీసీని సన్మానించిన వెబ్ సెక్షన్,యాక్సిస్ బాంక్

**30 .07.21 (మీడియాసెల్)** విశ్వవిద్యాలయంలోని ఇంజనీరింగ్ కళాశాలకు, ఎమ్.సి.ఏ.మరియ ఎమ్.బి.ఏ.కోర్సులకు ఏ.ఐ.సి.టి.ఇ. గుర్తింపు సాధనలో విశేషమైన కృషి చేసిన విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య మొక్కా జగన్నాథరావును యూనివర్సిటీ వెబ్ సెక్షన్ నుండి వెబ్ మాస్టర్ మంచెం శ్రీనివాసరావు,వెబ్ అసిస్టెంట్ గిరిధర సాయి రాజమండ్రి యాక్సిస్ బాంక్ తరపున సురేష్,ఫైనాన్స్ ఆఫీసర్ సత్యనారాయణ, అసిస్టెంట్ రిజిస్ట్రార్ విజయకుమారి సన్మానించారు.విశ్వవిద్యాలయ అభివృద్ధికి వీసీ కృషికి తమ హర్షాన్ని వ్యక్తంచేశారు.



వీసీని సన్మానిస్తున్న అధికారులు.

## సర్పంచుల శిక్షణలో రాజనీతి శాస్త్ర ఆచార్యుల సూచనలు

**31 .07.21 (మీడియాసెల్)** ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో గ్రామ సర్పంచులకు శిక్షణా తరగతులలో విశ్వవిద్యాలయ రాజనీతి శాస్త్ర అధ్యాపకులు శిక్షణనిచ్చారు.ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచులకు ఆయా జిల్లా కేంద్రాలలో శిక్షణ తరగతులను నిర్వహిస్తోంది. దీనిలో భాగంగా తూర్పుగోదావరి జిల్లాలోని రాజమహేంద్రవరం డివిజన్ పరిధిలో ఆయా మండలాల్లో నూతనంగా ఎన్నికైన సర్పంచులకు మూడు రోజుల చొప్పున మూడు బ్యాచిలు గా విభజించి తొమ్మిది రోజుల శిక్షణ తరగతులను విశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేశారు. ఈ శిక్షణా తరగతుల్లో రాజనీతి శాస్త్ర సహాయాచార్యులు డా.బిక్కిన బాలకృష్ణ మాట్లాడుతూ గ్రామ సభ సమావేశాలు ఏర్పాటు చేసి లబ్ధిదారుల ఎంపిక గ్రామసభల్లో జరిగితే పారదర్శకత ఏర్పడుతుందని అన్నారు. మహిళా సర్పంచులు వేరే ఒకరిపై ఆధారపడకుండా తమ హక్కులు విధులు తాము తెలుసుకోవాలన్నారు. మహిళా సాధికారతను సాధించి ఆదర్శ సర్పంచులు కావాలని ఆకాంక్షించారు. ఈ సమావేశంలో కోర్సు కోఆర్డినేటర్ డా.ఎన్. రాజశేఖర్, డా.కె.యామినీజ్యోత్స్న, జె.సూరయ్య తదితరులు పాల్గొన్నారు.




సర్పంచుల శిక్షణ తరగతిలో మాట్లాడుతున్న డా.బాలకృష్ణ




ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయానికి ఎ.ఐ.సి.టి.ఇ. గుర్తింపు లభించింది. దీనికి సంబంధించిన వివరాలను వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు నన్నయ న్యూస్ టీవీ యూట్యూబ్ చానల్ ద్వారా తెలియజేశారు. మరిన్ని వివరాలకు nannaya news tv లో వీక్షించండి.

యాంకర్ - టి.హెచ్.జి.సుశీల రెడ్డి, (ఎం.ఎ.సైకాలజీ)

## తొలి ఉపాధ్యాయుడు







మారుమూల కిర్గీజ్ ప్రాంతంలో తొలి పాఠశాలను స్థాపించి...... నవ సమాజ నిర్మాణం కోసం ఒక యువ ఉపాధ్యాయుడు పడ్డ తపనను, ఆ క్రమంలో అతను ఎదుర్కొన్న సవాళ్ళను మనసుకి హత్తుకునేటట్లు హృద్యంగా చెప్తారు రచయిత.

పల్లెటూరిలో అసలు చదువు, బడి అంటే విడ్డూరంగా ఉండే రోజులవి. ఇంకా పురాతన ఫ్యూడల్ పద్ధతులు రాజ్యమేలుతున్న రోజులవి అల్తినాయ్ కుటుంబం కూడా అందుకు అతీతం కాదు. అలాంటి ఆనంద రహిత జీవితాల్లోకి ఒక రోజు ద్యూషన్ అనే ఉపాధ్యాయుడు దిగివస్తాడు.


పిన్నలనీ పెద్దలనీ...... బ్రతిమిలాడి భయపెట్టీ చదువు నేర్పిస్తాడు. తెలివైన విద్యార్థిని అల్తినాయ్‌ని పై చదువుల కోసం పట్టణం పంపాలని కలలు కంటాడతను. అయితే అల్తినాయ్ మారేటి తల్లి ఆమెకి ఒక దుష్టుడితో బలవంతంగా పెళ్ళి చేయడానికి నిర్ణయిస్తుంది. పెళ్ళికి ఒప్పుకోని అల్తినాయ్‌పై అత్యాచారం చేస్తాడు ఆ దుర్మార్గుడు. ప్రాణాలను ఫణంగా పెట్టి ఆమెని రక్షించిన ద్యూషన్ ఆమె పై జరిగిన దౌర్జన్యం కేవల శారీరకమైన గాయం అనీ...... అన్నీ మర్చిపోయి ధైర్యంగా చదువుకోమనీ...... చెప్పి రహస్యంగా రైలు ఎక్కించి ఆమెను పట్టణం పంపిస్తాడు.

ఆ క్షణంలో అంతటి దుఃఖంలో అల్తినాయ్ మనసులో అవిస్మృతమయిన అందమైన భవిష్యత్తూ......ఆ స్వేచ్ఛారాలి మనస్సులో నెలకొన్న ఆత్మాభిమానమూ...... ఆ యవ్వన హృదయంలో తొలివలపు భావాలూ...... ఇవన్నీ రచయిత చెప్పే పద్ధతి అపురూపం. ఎలాంటి ప్రతిఫలాపేక్ష లేకుండా తాను పెద్దగా చదువుకోకపోయినా కేవలం లెనిన్ స్ఫూర్తితో తన తరువాతి తరం అయినా మంచి చదువులు చదవాలన్న ద్యూషన్ పాత్ర చిత్రీకరణ ఒక్క మాటలో చెప్పాలంటే అద్భుతం. ఇంతా సాధించీ చివరకు ఎవరూ గుర్తు పట్టని అనామకుడిగా అత్యంత సాధారణంగా ఒక పోస్ట్ మేన్‌గా మిగిలిపోయిన ద్యూషన్...... తాను చదివించి ప్రయోజకురాలిని చేసిన అల్తినాయ్ ముఖ్య అతిథిగా వచ్చిన స్కూల్‌కి అభినందనల టెలిగ్రాంలు ఇచ్చి నిర్వికారంగా వెళ్ళిపోవడం మన మనసుల్ని మెలిపెడుతుంది.

"లెనిన్‌ని గౌరవించినట్లుగా మనం సామాన్య వ్యక్తులను గౌరవించే గుణాన్ని ఎప్పుడో పోగొట్టుకున్నాం" అంటూ పశ్చాత్తాపం వ్యక్తం చేస్తూ అల్తినాయ్ వ్రాసిన ఉత్తరాన్ని మనమూ కన్నీళ్ళతోనే చదువుతాం. ద్యూషన్ గురించి తమ గ్రామానికే కాక దేశానికి తెలియవలసింది చాలా ఉందనీ...... తమ తొలి ఉపాధ్యాయుడు ద్యూషన్‌కు గౌరవంగా తమ స్కూల్ పేరు ద్యూషన్ స్కూల్‌గా నామకరణం చేయమనీ అల్తినాయ్ కోరడంతో కథ ముగుస్తుంది. చింగీజ్ ఐత్ మాతోవ్ తొలి ఉపాధ్యాయుడు తప్పనిసరిగా చదవాల్సిన పుస్తకం.

- డా.నారాయణ నక్కిన

## స్నేహితుల దినోత్సవం



స్నేహమేరా జీవితం!
స్నేహమేరా శాశ్వతం!!

"సాలీడు గూడు అల్లుతుంది,
పక్షి గూడు పెట్టుకుంటుంది,
మనిషి స్నేహ శీలతను
అల్లుకుంటాడు."

– ఎలిస్

స్నేహితుల దినోత్సవం (ఆగస్టు మొదటి ఆదివారం )

ప్రచురణ : మీడియా సెల్, ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం-రాజమహేంద్రవరం, ఈమెయిల్ :- nannayavani@aknu.edu.in